నమస్తే తెలంగాణ

మహబూబ్‌నగర్

నారాయణపేట

5 | మహబూబ్‌నగర్, ఆదివారం 14 ఏప్రిల్ 2024 | MAHABUBNAGAR NARAYANPET




బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన హైదరాబాద్‌లో శనివారం బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జీలు, ఎంపీ అభ్యర్థితో సమావేశం జరిగింది. సమావేశానికి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత బైకని శ్రీనివాస్‌యాదవ్, ముఖ్య నేతలు హాజరయ్యారు.

- హామీలన్నింటినీ తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్
- ఉచిత ప్రయాణం తప్పా ఒక్కటీ నెరవేరలేదు..
- హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీజేపీ
- రైతులు సాగునీటికి అల్లాడుతుంటే ఐపీఎల్‌తో సీఎం రేవంత్ కాలక్షేపం
- పార్లమెంట్‌లో తెలంగాణ గళం విప్పేది బీఆర్‌ఎస్సే..
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మరికల్‌లో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, వేదికపై ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్

# ఆగం చేస్తున్న సర్కారు

మక్తల్ టౌన్/ధన్వాడ/మరికల్/దేవరకద్ర, ఏప్రిల్ 13 : రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ సర్కారు ఆగమాగం చేస్తున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. కృష్ణ మండలం హిందూపూర్ బసవేశ్వర కల్యాణమండపంలో మాగనూరు, కృష్ణ మండలాల బీఆర్‌ఎస్ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన.., మరికల్ మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన.., మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అంతకుముందు మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం.. కృష్ణ మండలకేంద్రంలోని క్షీర లింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కుతున్నదన్నారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి బస్సుల్లో ఉచిత ప్రయాణ హామీని మాత్రమే అమలు చేసిందన్నారు. నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుబంధును కూడా ఇప్పటివరకు పూర్తిగా ఇవ్వలేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో మరిన్ని దొంగ హామీలతో ఓట్ల కోసం కాంగ్రెసోళ్లు వస్తారని.. వారిని లెక్కచేయకుండా బీఆర్‌ఎస్‌ను ఆదరించి పాలమూరు గడ్డపై గులాబీ జెండాను ఎగురవేసి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అసెంబ్లీ ఫలితాలను గుర్తుంచుకొని ఎంపీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని మరోసారి ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికారం కోల్పోయాక కార్యకర్తలు భయంగా తిరుగుతున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మనోధైర్యాన్నిచ్చారు. కేసీఆర్ సర్కారు పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందడంతో సుఖసంతోషాలతో జీవనం గడిపారన్నారు. కానీ, నేడు రైతులు సాగునీరు లేక అల్లాడుతున్నారని, ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారన్నారన్నారు. వీటినన్నింటినీ చూస్తుంటే కడుపు తరుక్కుపోతున్నదని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఐపీఎల్ మ్యాచులు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారంటూ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్‌పై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గళాన్ని వినిపించేది బీఆర్‌ఎస్ ఎంపీలేనన్నారు. పదేండ్లలో పార్లమెంట్ సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అత్యధికంగా మాట్లాడిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటలకు సాగునీరు అందక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. వరికి ఇస్తామన్న రూ.500 బోనస్ హామీని తుంగలో తొక్కిందన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పాలనకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కకుండా చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హత్యారాజకీయాలకు పాల్పడుతున్నదని, అయోధ్య రామమందిరాన్ని అడ్డుపెట్టుకొని తమకే ఓటువేయాలంటూ అడుగుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలెవరూ అధైర్యపడకుండా మే 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఆయా సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, టీపీసీ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, కృష్ణ జెడ్పీటీసీ అంజనమ్మ, మాగనూర్ మాజీ జెడ్పీటీసీ అనసూయమ్మ, దేవరకద్ర ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, మాగనూరు, మక్తల్, ఆత్మకూరు మండలాల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్, నాయకులు శివరాజ్ పాటిల్, మధుసూదన్‌రెడ్డి, మోనేష్, శివప్ప, ఈశ్వర్‌యాదవ్, మారెప్ప, శ్రీహరి, రాజవర్ధన్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాజేందర్‌గౌడ్, వెంకటరెడ్డి, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, గోవర్ధన్, రాములు, భీమయ్యగౌడ్, భీంరెడ్డి, చంద్రశేఖర్, విజయసాగర్, సుదర్శన్‌రెడ్డి, రామస్వామి, బాపనపల్లి, శ్రీనివాసులు, నరసింహగౌడ్, చిన్నారెడ్డి, సచిన్, సునీల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో జరిగిన సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు


## అందరికీ కేసీఆరే గుర్తొస్తున్నారు..



రాష్ట్రాన్ని పదేండ్లు కేసీఆర్ సుభిక్షంగా పాలించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనతో ప్రజలు, రైతులకు కేసీఆరే గుర్తుకొస్తున్నారు. అచరణకు నోచుకోని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారు. రైతంగాన్ని, పేదలను కాపాడేందుకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కంకణబద్ధులై ముందుకు సాగాలి.

*- లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షుడు*

## మరోసారి ఆదరించండి..



స్థానికుడైన నన్ను ఎంపీ ఎన్నికల్లో మరోసారి ఆదరించాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయింది. అయినా, ప్రతి పల్లెలో పార్టీ బలంగా పాతుకుపోయింది. ప్రతి కార్యకర్త అభ్యర్థిలా ముందుకు కదిలి ఎంపీ ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపించాలి. పదేండ్లు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించిన కేసీఆర్ మన మధ్యే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెసోళ్లు అలివి కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక వాటి ఊసే ఎత్తడం లేదు. స్వలాభం కోసం పాలన సాగిస్తూ రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసేలా వ్యవహరిస్తున్నది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం హత్యా రాజకీయాలు చేస్తున్నది. అయోధ్య రామ మందిరాన్ని అడ్డుపెట్టుకొని ఎంపీ ఎన్నికల్లో తమకే ఓటు వేయాలని ప్రజలను మభ్యపెడుతున్నది. తనను గెలిపిస్తే తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటుకు సిద్ధమవుతా. కృష్ణ మండలంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు త్వరలోనే చర్యలు చేపడతాం. బీఆర్‌ఎస్ హయాంలో పదవులు అనుభవించిన నాయకులు ఓపికతో ఉండలేక ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారు. వారిని వెళ్లనిచ్చి ఉన్న వారితోనే పార్టీని పటిష్టంగా మార్చుకుందాం.

*- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి*

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం..



ఈ ప్రాంత అభివృద్ధి కోసమే బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నారాయణపేటను జిల్లాగా ప్రకటించారు. 420 హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో విఫలమైంది. నారాయణపేటకు వస్తున్న రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలు చేస్తారు? రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారో స్పష్టతనివ్వాలి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలి. మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 పొందిన మహిళలు, రూ.4వేల పింఛన్ వస్తున్న వృద్ధులు, రూ.2లక్షల రుణమాఫీ పొందిన రైతులే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలి. ఈ పథకాలు పొందని వారంతా బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలి. కాంగ్రెస్ అధికారం చేపట్టాక సంక్షేమ పథకాలను నీరుగార్చింది. రెండు లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలని భావించి నాటి సీఎం కేసీఆర్ పీఆర్ఎల్ఐకి శ్రీకారం చుడితే.. ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను కాంగ్రెస్ నాయకులు రద్దు చేశారు. ఒకరేమో ధన్వాడ ఆడబిడ్డగా చెప్పుకొని ఎమ్మెల్యేగా గెలిచి మట్టి, ఇసుక వ్యాపారాలకు శ్రీకారం చుట్టారు. పేట, పాలమూరు జిల్లాలోని ఏడుగురు మాజీ ఎమ్మెల్యేలందరం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం. పార్టీ మారే ప్రసక్తే లేదు. కార్యకర్తలకు అండగా ఉంటూ బీఆర్‌ఎస్‌ను బతికించుకుంటాం. అతివిశ్వాసం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయాం. ఈసారి కష్టపడి పనిచేసి ఎంపీగా మన్నెను మరోసారి గెలిపించుకుందాం.

*- రాజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు*

## పార్టీ మారే వారంతా అవకాశవాదులే..



స్వలాభం కోసం పార్టీలు మారే వారిని వదిలిపెడితేనే మనం బాగుపడతాం. బీఆర్‌ఎస్ నాయకులను బతిమాలి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. పార్టీని వీడే వారి గురించి కార్యకర్తలు ఆలోచించొద్దు. ప్రస్తుతం బీఆర్‌ఎస్‌లో ఉన్నవారంతా పార్టీ విజయం కోసం సైనికుల్లా పనిచేయాలి. నాడు తెలంగాణకు విద్యుత్ ప్లాంట్ మంజూరైతే.. దానిని కర్ణాటకకు తరలించి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కరెంటు కోతలు, సాగునీటి కష్టాలను ఎదుర్కొనే దౌర్భాగ్యం దాపురించింది. సాగునీరివ్వలేని అసమర్థుడు ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న దురదృష్టం. కాంగ్రెస్ వస్తే కష్టాలు తప్పా మరేవీ ఉండవు. వచ్చే ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం.

*- చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే*

## గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టారు..



కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రజలకు మొండి చేయి చూపించారు. ఇలాంటి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలి. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామన్న హామీపై ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు.

*- ఆల వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే*

## బీఆర్‌ఎస్‌ను వీడను.. కేసీఆర్‌తోనే ప్రయాణం

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి




మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

మద్దూర్(కొత్తపల్లి), ఏప్రిల్ 13 : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తోనే తన ప్రయాణమని, పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. తన సోదరుడు పట్నం మహేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినా తాను మాత్రం కేసీఆర్ వెన్నంటే ఉంటానన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మద్దూరులో శనివారం కొత్తపల్లి, మద్దూర్ మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం మాట్లాడుతూ ఎంపీ మన్నెకు మద్దతు గా సోమవారం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరవుతారని.. మద్దూర్, కొత్తపల్లి మండలాలకు చెందిన కార్యకర్తలందరూ హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 120 రోజుల్లోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, ఆరు గ్యారెంటీలను అమలు చేసే దాక వదలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలదీక్షకు తరలిరండి

- నడిగడ్డ ప్రజల తాగునీటికోసం 15న దీక్ష
- హాజరుకానున్నఎమ్మెల్యేహ రీశ్‌రావు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఏప్రిల్ 13 : నడిగడ్డ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు జలదీక్ష చేపడుతున్నట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని.. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వచ్చే నెలలో నడిగడ్డ ప్రజలకు తాగునీరు దొరికే పరిస్థితి లేదన్నారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. గద్వాల ప్రజల తాగునీటి గోస తీర్చేందుకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నారాయణపూర్ డ్యాం నుంచి జూరాలకు ఐదు టీఎంసీల నీరు విడుదల చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పాత బస్టాండ్‌లో దీక్ష చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ పదేండ్లలో ఎప్పుడూ తాగు, సాగునీటికి ఇబ్బందులు రాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ముందుచూపు లేక ఈ పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. జలదీక్ష కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై జలదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్ నాగిరెడ్డి, నాయకులు సతీశ్‌కుమార్, గోవిందు, సంగాల నర్సింహులు, కురుమన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుదాం

- బీఆర్‌ఎస్ గెలుపునకు కృషిచేద్దాం : మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఏప్రిల్ 13 : కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు నెలల్లోనే హామీల అమలులో విఫలమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విమర్శించారు. శనివారం కల్వకుర్తిలోని వైఆర్‌ఆర్ కాంప్లెక్స్‌లో నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీలు ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి, దశరథ్‌నాయక్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలాల వారీగా సమన్వయ కమిటీ సభ్యుల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. అనంతరం జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలను ప్రజలు, రైతులు ఈసడించుకుంటున్నారన్నారు. గ్రామాల వారీగా కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రంలో బీజేపీ చేస్తున్న దమనకాండను ప్రజలకు వివరించాలన్నారు. పథకాలను పక్కన బెట్టి కాంగ్రెస్ నేతలు సొంత పనులను చేసుకుంటున్నారనే విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో డీ-82పై గప్పాలు కొట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి త్వరలోనే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకుందామన్నారు. గ్రామాల్లో ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను సమర్థవంతగా వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులు విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, చెన్నకేశవులు, ఎల్‌ఎన్ రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్‌యాదవ్ తదితరులున్నారు.





# కాదేది కవితకనర్హం






- పేపర్‌తో అద్భుతాలు సృష్టిస్తున్న పాలమూరు ఇన్నోవేటివ్ ఉమెన్



పేపర్ దొరికిందంటే చాలు ఆమె చేతులు అద్భుతాలు చేస్తాయి.. వివిధ రకాల బొమ్మలు, అలంకరణ వస్తువులతో ఔరా అనిపిస్తున్నది. శ్రీశ్రీ చెప్పిన విధంగా.. 'అగ్గిపుల్ల, సబ్బు బిళ్ల, కుక్కపిల్ల.. కాదేది 'కవిత' కనర్హం. చీపురు పుల్ల.. కాగితం ముక్క.. అట్టపెట్టె.. చివరకు తిని పారేసే పిస్తా పట్టు కూడా కాదేది క్రియేటివిటీకి అనర్హం అని నిరూపిస్తున్నది. మహబూబ్‌నగర్‌కు చెందిన కవిత క్రియేటివిటీకి కేరాఫ్‌గా మారింది. డిగ్రీ పూర్తి చేశాక వివాహమై తర్వాత కొడుకు పుట్టిన తర్వాత హిందీ పండిత్ ట్రైనింగ్‌ను ఆమె పూర్తి చేసింది. ఐదేండ్లు కేశవరెడ్డి స్కూల్‌లో హిందీ టీచర్‌గా పనిచేశారు. ఆమె భర్త శివప్రసాద్ స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన ప్రోత్సాహంతోనే అలంకరణ వస్తువులు తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇలా తన ప్రతిభకు పదునుపెట్టింది. పేపర్‌తో ఫ్లవర్‌వాజ్‌లు, బుట్ట బొమ్మలు, పూల బుట్టలు, సైకిల్ బొమ్మలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వస్తువులు ఆమె చేతుల మీదుగా తయారుకావాల్సిందే.. మనం పిస్తా తిన్న తర్వాత పొట్టును పడేస్తాం.. కానీ ఆమె మాత్రం పొట్టుతో డోర్ ఆర్చీలు, దీపావళి దీపాలు, అలంకరణ వస్తువులు.. ఇలా ఎన్నో రకాల బొమ్మలు తయారు చేసి తన టాలెంట్‌తో అబ్బురపరుస్తున్నది. అలాగే కాడ్‌బోర్డులతోనూ, పెన్సిల్ పొట్టుతోనూ ఇంకా ధారాలతోనూ, చీపురు పుల్లలతోనూ అలంకరణ, ఇతర వస్తువులను సృష్టిస్తున్నది. ఖాళీ సమయం దొరికితే చాలు ఏదైనా వెరైటీగా.. అందంగా.. తయారు చేయడం తన హాబీ అని కవిత చెబుతున్నది. తయారైన వస్తువులను చూసి అందరూ అభినందిస్తుంటే సంతోషం, సంతృప్తిని ఇస్తుందంటున్నారు. ఈ క్రియేటివిటీని పది మందికి తెలిసేలా, ఉపయోగపడేలా ప్రయత్నించాలన్నదే నా ఆకాంక్ష.. భవిష్యత్తులో ఏదైనా స్వయం ఉపాధి శిక్షణ సంస్థని నెలకొల్పాలని నా కోరిక అని తన మనస్సులోని మాటను బయటపెట్టింది.. ఇన్నోవేటివ్ ఉమెన్.

*- బందిగె గోపి, ఫొటోగ్రాఫర్ మహబూబ్‌నగర్*


SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్

అధునాతన MRI 3.0 Tesla నూతన స్కాన్!



మెషిన్, SVS హాస్పిటల్ లో ఏర్పాటు చేయబడినది. ఈ స్కాన్ ద్వారా మెదడు, కీళ్లు, వెన్నెముక, రక్తనాళాలు, ఇతర శరీర బాగాలలోని అతి సూక్ష్మమైన లోపాలను కూడా గుర్తించబడును. అనుభవజ్ఞులైన రేడియాలజిస్టులచే రిపోర్ట్ త్వరగా ఇవ్వబడును.

- MRI Any Scan - ~~5500/-~~ - 3500/- Only
- MRI Whole Spine - ~~6000/-~~ - 4000/- Only

గమనిక : ఈ స్కాన్ మెషిన్ బోర్ డయా పెద్దదిగా ఉండడం వలన పేషెంట్‌కు స్కాన్ చేసేటప్పుడు భయం కలుగదు.

వివరాలకు : ఈ 6303444232 / 7893888529 నెంబర్ల పై సంప్రదించగలరు.